# సీఎం సభకు తరలిన నాయకులు



కుభీర్ : పార్డీ (కే) నుంచి తరలి వెళ్తున్న బీఆర్ఎస్ పార్టీ నాయకులు



బాసర : సభకు తరలి వెళ్తున్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు

కుభీర్, నవంబర్ 3 : మండల కేంద్రంతో పాటు మండలంలోని పార్డి (కే), సాంవ్లీ, పల్సి, నిగ్వా, పార్డీ (బీ), మాలేగాం, డొడర్నా తండా, సిర్పెల్లి తండా, మర్ల గొండ తదితర గ్రామాల నుంచి భైంసాలో జరిగిన ప్రజా ఆశీర్వాద సభకు భారీగా బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు తరలి వెళ్లారు. ప్రత్యేక వాహనాలతోపాటు ఆటోలు, ఇతర వాహనాలు, ద్విచక్రవాహనాలు భారీ సంఖ్యలో తరలి వెళ్లారు. మండల పార్టీ అధ్యక్షుడు ఎన్నిల అనిల్, జిల్లా ప్రధాన కార్యదర్శి తూము రాజేశ్వర్, సహ కార సంఘం చైర్మన్ రేకుల గంగాచరణ్, వైస్ ఎంపీపీ మోహియోద్దీన్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పార్టీ పదాధికారులు సమాయత్తం చేస్తూ వాహనాల్లో తరలించారు.

### బాసరలో..

బాసర, నవంబర్ 3 : భైంసాలో శుక్రవారం నిర్వహించిన సీఎం కేసీఆర్ సభకు మండలం నుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. ప్రత్యేక వాహనాలతో పాటు, బైక్‌లపై పెద్ద సంఖ్యలో తరలి వెళ్లారు. కేసీఆర్ జిందాబాద్ అంటూ పెద్ద పెట్టున నినాదాలు చేశారు. మహిళలు సైతం పెద్ద సంఖ్యలో తరలి వెళ్లారు.

### ముథోల్‌లో..

ముథోల్, నవంబర్ 3 : ముథోల్‌తో పాటు మండలంలోని అన్ని గ్రామాల నుంచి ప్రజలు స్వచ్ఛందంగా భైంసాలో చేపట్టిన ప్రజా ఆశీర్వాద సభకు భారీగా తరలి వెళ్లారు. నాయకులు, కార్యకర్తలు అభిమానులు వెళ్లి సభా విజయవంతంలో పాల్గొన్నారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అఫ్రోజ్ ఖాన్‌తోపాటు పార్టీ కార్యక ర్తలు తదితరులు పాల్గొన్నారు.

### కుంటాలలో..

కుంటాల, నవంబర్ 3 : భైంసాలో శుక్రవారం జరిగిన బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభకు కుంటాల మండలం నుంచి భారీ ఎత్తున బీఆర్ఎస్ శ్రేణులు అభిమానులు తరలివెళ్లారు. బీఆర్ఎస్ కన్వీనర్ దత్తు ఆధ్వర్యంలో గ్రామాల నుంచి వాహనాల్లో సభకు బయలుదేరి వెళ్లారు. జడ్పీటీసీ కొత్తపల్లి గంగామణి బుచ్చన్న, నాయ కులు అశోక్ రెడ్డి, రమణా గౌడ్, వెంకటేశ్, ఆనం ద్ రావు, ముజిగే ప్రవీణ్, సట్ల గజ్జారాం, జుట్టు మహేందర్, భోగ లక్ష్మణ్, పెంటవార్ దశరథ్, పురుషోత్తం, రజనీకాంత్, సునీల్, ఒడ్నం అనిల, రాకేశ్, గజేందర్, తాటి మహేశ్, గైని సాయికుమార్, బొంతల పోశెట్టి, హైమద్ పాషా, మధు, దాసరి కిషన్, కిష్టయ్య, చంద్రకాంత్, పెద్దింటి పోశెట్టి, సట్ల వినోద్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ముథోల్ : సభకు బయలుదేరిన మహిళలు, నాయకులు



కుంటాల : సీఎం సభకు తరలి వెళ్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

# సభ విజయవంతం చేయడంపై కృతజ్ఞతలు




భైంసా ప్రజా ఆశీర్వాద సభలో మాట్లాడుతున్న సీఎం కేసీఆర్

భైంసా, నవంబర్ 3 : ప్రజా ఆశీర్వాద సభ విజయవంతం చేసినందుకు ప్రజలకు, నాయకులకు, కార్యకర్తలకు, కేసీఆర్ అభిమానులకు, మహిళలకు, ప్రతి ఒక్కరికీ పేరుపేరున ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నట్లు ఎమ్మెల్యే విఠల్ రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

### ఆటపాటలతో..

ముథోల్, నవంబర్3 : భైంసా లో ప్రజా ఆశీర్వాద సభలో ప్రముఖ గాయకులు మధుప్రియ, మానుకొండ ప్రసాద్ ఆటపాటలతో సభకు వచ్చిన ప్రజలకు ఊర్రూతలుగించారు. సభా ప్రాంగణంలో వారు పాడిన పాటలకు కార్యకర్తలు, ప్రజలలో ఉత్తేజాన్ని నింపింది. దీంతో మహిళలు, పెద్దలు పాటలకు జతకట్టి నృత్యాలు చేస్తూ జై తెలంగాణ అంటూ నినాదాలు చేశారు. ప్రజలతో సభా ప్రాంగణం దద్దరిల్లింది. మూడోసారి కేసీఆరే సీఎం అంటూ ప్రజలు నినాదాలు చేశారు




పాటలు పాడుతున్న కళాకారులు



నినాదాలు చేస్తున్న జనం

## కేసీఆరే కొండంతా ధైర్యం..

- హ్యాట్రిక్ సీఎం ఖాయం.. అన్నివర్గాలకు అండ బీఆర్ఎస్సే..
- సభకు హాజరైన సబ్బండవర్గాల మనోగతం

కుభీర్, నవంబర్ 3 : సీఎం కేసీఆర్‌కు కొండంతా అభిమానంతో మహిళలు, ముస్లింలు, దివ్యాంగులు, యువకులు భైంసాలో జరిగిన సీఎం బహిరంగ సభకు ఉత్సాహంగా తరలివచ్చారు. తమకుకు పింఛన్లు ఇస్తున్న పెద్ద కొడుకు.. తమ బిడ్డలకు కల్యాణలక్ష్మి అందిస్తున్న పెద్దన్న, ఆసరా పింఛన్లతో పండుటాకులకు అండగా ఉంటున్న సీఎం కేసీఆర్‌ను కళ్లారా చూశామంటూ ఆనందం వ్యక్తం చేశారు. కేసీఆర్‌పై అభిమానం వారి మాటల్లోనే..

### మళ్లీ కేసీఆరే రావాలి..



ప్రతి రోజూ టీవీలో చూస్తున్నాం. నేడు ఆయనను కళ్లారా చూసే భాగ్యం కలిగింది. కేసీఆర్ మీద అభిమానంతో కుభీర్ మండలంలో డొడర్నా 4 నుంచి సభకు వచ్చాను. ఆయనను నేరుగా చూడడం... ఆయన మాటలు ఆసక్తిగా వినడంతో రాజకీయ నాయకుడు అంటే ఇలా ఉండాలని అనుకుంటున్నాను. మళ్లీ కేసీఆరే రావాలి.

**- మల్లుకా రాథోడ్, డొడర్నా -4(కుభీర్)**

### ఆసరా పింఛన్లతో కొండంతా అండ..



వృద్ధులు, ఒంటరి మహిళలు, వితంతువులు, దివ్యాంగులకు అండగా ఉంటూ ఆసరా పింఛన్లతో కొండంతా ధైర్యం నింపుతున్నది కేసీఆర్ సారే. మళ్లీ సీఎంగా రావాలని కోరుకుంటున్నాం. కేసీఆర్‌కే మా మద్దతు. ఈ ప్రాంత ఎమ్మెల్యే విఠల్ రెడ్డికి మా ఓటు వేస్తాం. బీఆర్ఎస్ ప్రభుత్వమే మళ్లీ అధికారం అధికారంలోకి వస్తుంది..

**- గంగాధర్ కాలేవార్, వడ్‌గాం(భైంసా)**

### ఆసరా ఆదుకుంటున్నది..



పండుటాకులమైన తమకు రూ. 2016 నెల నెలా పింఛన్ అందిస్తున్న సీఎం కేసీఆర్‌కు మా కృతజ్ఞతలు, మా కుటుంబ సభ్యులు కూడా మాకు ఒక్కో సమయంలోబంధువుల ఇంటికి వెళ్దామంటే డబ్బులు ఇచ్చేవారు కాదు. నాలాంటి వారెందరికో వృద్ధాప్య పింఛన్ భరోసాను కల్పిస్తున్నది. మాకు ఎంతో ఆసరాగా నిలుస్తున్నాయి. కేసీఆర్ సార్ మళ్లీ గెలవాలి. ఎమ్మెల్యే విఠల్ రెడ్డి అత్యధిక మెజార్టీతో విజయం సాధిస్తారు.

**- బెల్లిడ్గా(లచ్చన్న)**

### దివ్యాంగుల పాలిట దేవుడు..



50 ఏళ్ల నుంచి ఎవరూ పట్టించుకోలే. మాకు కేసీఆర్ సారు నెలకు రూ. 4016 అందిస్తూ దివ్యాంగుల్లో ఆత్మస్థైర్యాన్ని కల్పించిన మా పాలిట దేవుడు. ఆయనకే ఓటు వేసి మళ్లీ మూడోసారి హ్యాట్రిక్ ముఖ్యమంత్రిగా కేసీఆర్ సార్‌ను చూడాలని ఉంది. ఎమ్మెల్యే విఠల్ రెడ్డిని మూడోసారి గెలిపించుకుంటాం.

**- బైరోళ్ల విఠల్, చించాల, దివ్యాంగుడు(ముథోల్)**

### సీఎం కేసీఆర్ మేనమామ లాగా..



సీఎం కేసీఆర్ వచ్చిన తర్వాత అందరి మహిళలకు మేనమామలా రూ. 1,00,116 లు వారి పిల్లల వివాహాలకు అందిస్తున్నారు. మా గ్రామంలో చాలా మంది ఆడ పిల్లల పెళ్లిళ్లకు మా మేనమామలా కల్యాణలక్ష్మి పేరిట ఆర్థిక సాయం అందించి ఆదుకుంటున్నారు. ఇలాంటి కార్యక్రమాలు కేవలం కేసీఆర్‌కే సాధ్యమైంది. దీంతో మహిళలందరూ సీఎం కేసీఆర్‌ను మళ్లీ ముఖ్యమంత్రిగా చూడాలని కోరుకుంటున్నారు.

**- విజయశ్రీ, గొల్లమాడ(కుంటాల)**

### మైనార్టీల ఆత్మబంధువు..



సీఎం కేసీఆర్ మైనార్టీల కోసం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నారు. మైనార్టీ విద్యార్థులకు ఉన్నత చదువులు అందించాలనే లక్ష్యంతో పాఠశాలలను నెలకొల్పారు. షాదీముబారక్, రంజాన్ తోఫాతోపాటు, మసీదులో ఉండే గురువులకు జీవన భృతి కల్పిస్తున్నారు.

**-ఎండీ ఇసాక్, చాక్‌పెల్లి, నర్సాపూర్(జీ))**